సౌందర్యానికి నిజమైన అర్థం చివరికైనా ఆమె తెలుసుకుందా?

# విలువ

డా. రావర్ల రాధాకృష్ణ కథ

న్యూయార్క్ నగరంలో ఒక అధునాతనమైన అపార్ట్‌మెంట్.

ప్రీతి అప్పుడే చేతినిండా పేకెట్లతో వచ్చి కాలింగ్ బజ్ నొక్కింది. తలుపు తెరుచుకుంది. లోపలనుంచి మాలతి వచ్చింది. "ఏమిటమ్మా పొద్దున్ననగా వెళ్ళావు నీ షాపింగ్ ఇంత సేపా మరీ విడ్డూరం? మీ అన్నయ్య ఇప్పటికి నాలుగుసార్లు ఫోన్ చేసారు "ప్రీతి వచ్చిందా ప్రీతి వచ్చిందా" అంటూ ఒకటే కంగారుగా" అంటూ విలదీసింది.

"అబ్బబ్బ! నన్ను ముందు లోపలికి రానీ వదినా. షాపింగ్ చేసి నా గొంతుక తడారిపోయింది". ప్రీతి మాలతిని తోసుకుంటూ లోపలికొచ్చి సోఫాలో కూలబడినట్టుగా కూచుంది. "గెట్‌మీ వన్ కోక్ వదినా. అయాం డైయింగ్ ఆఫ్ థర్స్ట్" ఆజ్ఞ, అర్థింపు కలబోసినట్టుగా అంది.

మాలతి గబగబా వెళ్ళి ఫ్రిజ్ తెరిచి కోక్‌తీసి ప్రీతి కందించి తను కూడా సోఫాలో కూచుంటూ అడిగింది. "ఆ ఇప్పుడు చెప్పమ్మా. ఇంత ఆలస్యం అయిందేమిటి?"

ప్రీతి అప్పటికే కోక్ తాగటం పూర్తిచేసి బాటిల్ టీపాయ్‌మీద పెడుతూ "నేను షాపింగ్‌కెళ్ళేసరికి అక్కడ నాతో పనిచేస్తున్న డిసూజా కనిపించి మాంచి చైనీస్ కరాటే పిక్చర్ ఉందంటే ఇద్దరం వెళ్ళాం" అంది.

ఆ మాటలు వింటూనే మాలతి ముఖం అప్రసన్నంగా తయారయింది.

"ప్రీతీ! నువ్వింకా చిన్నపిల్లనను



కుంటున్నావా? నీకు ఇరవై మూడేళ్ళు. నీకు పెళ్ళి చేయాలని మేమిద్దరం నీకు ఇండియాలో సమ్మంధాలు చూస్తూన్న సంగతి నీకూ తెలుసు. ఇలా పరాయి మగాళ్ళతో సినిమాలు, షికార్లు తిరగడం మీ అన్నయ్యకీ, నాకూ నచ్చదు'' అంది సీరియస్‌గా.

ప్రీతి లేచి నుంచుని భుజాలెగరేస్తూ

పెద్ద పెట్టున నవ్వుతూ ''ఓ! పూర్ వదినా! ఇదేమైనా ఇండియాలో ఒక పల్లెటూరనుకు న్నావా? ఓ ఆడపిల్లా, మగాడూ కలిసి జస్ట్ సినిమాకి వెళ్ళినంతలో ఏం మునుకుపోయి ందని? సిల్లీ రియల్లీ యూ ఆర్ బీయింగ్ సిల్లీ. అన్నయ్య రానీ నేనే అడుగుతాను. దీంట్లో అంత 'సిన్' ఏముందో'' అంది.

''ప్రీతీ!'' మాలతింకా సీరియస్‌గానే అంది. ''ఇవాళే ఇండియా నుంచి ఉత్తరం వచ్చిందిట మీ అన్నయ్య నాకు ఫోన్ చేసి చెప్పారు. అతనొక డాక్టరుట. కానీ వాళ్ళు సాంప్రదాయాలకి విలువనిచ్చే మనుష్యులు. ఇంతకన్నా నీకు చెప్పాల్సిన అవసరం లేదను కుంటాను''. టీపాయ్ మీద ప్రీతి ఖాళీ చేసిన కోకో కోలా బాటిల్ లోపలికి తీసికెళ్ళి పోయింది.

ప్రీతి తన వదిన వెళ్ళిన వైపే చూస్తూ ఉండిపోయింది.

**  **  **

ఇండియాలో...

విశాఖపట్నంలో...

ఆవేళ ప్రీతిని చూసుకోడానికి పెళ్ళివా రు వస్తున్నారు.

సరిగ్గా అంతకుముందు రోజే ఇండియా వచ్చారు ప్రీతి, మాలతి, సురేష్.

సురేష్ అన్నగారయిన సత్యం మువ్వలవా నిపాలెంలో స్వంత ఇల్లు కట్టుకున్నాడు. రెండు గదులు, హాలు, చిన్నవంటగది ఇదీ యిల్లు. ఇల్లంతా పొందికగా, శుభ్రంగా ఉంచారు.

ప్రీతి పెద్ద వదిన లక్ష్మి కాస్త సనాతనాచా రాలు గలది. ఆడబడుచుకి తన ఎర్రపట్టు చీర కట్టబెట్టి వాలుజడ వేసి కనకాంబరాలు పెడదామనుకుంది. కానీ ప్రీతి వాటన్నిటినీ తిరస్కరిస్తూ ''నేనలా గంగిరెద్దులా తయారవలేను బాబోయ్ సింపుల్‌గా తయారవుతాను. నన్ను చేసుకు నేవాడు నాపై మెరుగులు చూసి చేసుకుం టాడా వదినా?'' అంది.

''నీ ఇష్టమమ్మా'' అనేసింది లక్ష్మి లోపలికి వెళ్ళిపోతూ.

టైం ఆరున్నరవుతూంటే టాక్సీ ఇంటి ముందాగింది. తోడి కోడళ్ళిద్దరూ వీధిలో కొచ్చారు. బిలబిలమంటూ ఎందరో దిగుతారని ఊహించిన వాళ్ళకి ఒక రకంగా ఆశ్చర్యం ఎదురయింది.

పెళ్ళికొడుకు సారథి, అతనితల్లి మంగ మ్మగారు మాత్రమే దిగారు అందులోనుం చి ఆ ఇద్దర్నీ సాదరంగా లోపలికి తీసుకొచ్చా రు. ముందు అనుకున్నట్టుగానే పెద్ద ఆర్భాటా లేమీ లేవు.

ప్రీతి లోపలనుంచి వచ్చింది. గులాబి రంగు జార్జెట్ చీరతో, చెవులకు చిన్న ఒంటి ముత్యం దుద్దులతో తలంటి పోసుకు న్న జుట్టుకి వదులుగా ఒక రిబ్బన్‌తో కట్టేసి సింపుల్‌గా తయారైనా చూపరులని ఆకర్షిం చేలా ఉంది.

సారథికి దగ్గరగా ఉన్న ఒక గ్రాడ్జెజ్ కుర్చీలో కూచుంది. ఎదురుగా కూచున్న సారథిని చూస్తూ ''మీరేనా డాక్టర్ సారథి?'' అంది.

''అవును. మీ పేరు ప్రీతి కదూ''. సారథి అన్నాడు నవ్వుతూ.

''అది సరే. మీ పళ్ళు ఇలా ఎత్తుగా,

అసహ్యంగా ఉన్నాయి కదా. మీరొక డాక్టరై ఉండీ ఆ సంగతి ఇన్నాళ్ళూ నిర్లక్ష్యం చేశారేం?'' అంది.

సారధి అవమానంతో ఏం మాట్లాడకుండా ఉండిపోయాడు.


సత్యం, సురేష్ లిద్దరూ ఈ హఠాత్పరిణామానికి ఒక్క క్షణం అవాక్కయ్యారు.

మొదట తేరుకున్నది సత్యం. ''ప్రీతీ!' బిగ్గరగా అరిచాడు. ''నీకు ఒంటి మీద తెలివి ఉండే మాట్లాడుతున్నావా? మన ఇంటికి పెళ్ళి చూపులకని వచ్చిన ఒక మర్యాదస్తులని పట్టుకుని ఇలా అవమానించడానికి నీకు సిగ్గులేదూ?'' అన్నాడు కుర్చీలోంచి లేచి ప్రీతి దగ్గరగా వచ్చి.

ఇంక లక్ష్మి, మాలతి సంగతి సరేసరి! వాళ్ళకసలు ఎటువైపు చూడాలో ఏం మాట్లాడాలో అర్థంకాక అయోమయ పరిస్థితిలో ఉండిపోయారు.

కానీ ప్రీతి మాత్రం నిర్లక్ష్యంగా కుర్చీలోంచి లేచి పచార్లు చేస్తూ ''ఏమిటన్నయ్యా! లేకపోతే! ఇతను డాక్టరే కావచ్చు. కానీ మా ఇద్దరికీ ఈడు జోడు అంటారే. అలాంటిదేమైనా ఉందా? ఛీ. ఛీ. ఇలాంటి నాసిరకం సమ్మంధం అని ముందే తెలుస్తే నేనీ పెళ్ళిచూపులకి ఒప్పుకునే దాన్నే కాదు. అమెరికాలో వెయ్యి డాలర్లు సంపాదిస్తూన్న నాలాంటి గ్రీన్ కార్డ్ హోల్డర్ కిలాంటి అనాకారియైన వాడికి భార్య కావటంకన్న దురదృష్టమే ముంటుంది. ఓ! అయ్ హేట్ దట్ వెరీ అయిడియా. అయ్ జస్ట్ కాంట్ ఇమాజిన్ మై సెల్ఫ్ యాజ్ హిజ్ వైఫ్. దట్సాల్!'' అంటూ విసవిసా లోపలికెళ్ళిపోయింది.

అంతవరకూ మౌనంగా ఉన్న మంగమ్మ గారు లేచి మంచుని పమిటకొంగు భుజాల చుట్టూ కప్పుకుని తోడికోడళ్ళిద్దరితో ''చూడండమ్మా. మావాడు అదేదో అమెరికా వెళ్ళాలని ఉబలాపడుతూంటే కాదనలేక వచ్చాను కానీ నాకు మొదట్నుంచీ ఈ సమ్మంధం అంటే అస్సలు ఇష్టమే లేదు.



రికాలో పెరిగిన పిల్లకి మన సాంప్రదా ట్లూ అవీ ఏం తెలుస్తాయిరా అని త్తుకున్నాను. వాడు వింటేనా? బుద్ధి ని వచ్చినందుకు మీ ఆడబడుచు కు తగిన శాస్తి చేసింది. ఎందరో డపిల్లల్ని చూశాను గాని ఇంత పొగరుబో ని ఎక్కడా చూడలేదమ్మా. మా వాడిని ంతగా అవమానించిన ఆ పిల్లని మీలో ఒక్కరు ఒక్కరు కూడా మందలించలేరా?' అంది గొంతుకలో ఏదో అడ్డుపడ్డట్టయి ఆపై మాట రాలేదావిడికి.

"క్షమించండి పిన్నిగారూ" అంటూ ఆవిడ కాళ్ళు పట్టుకున్నంత పని చేశారు లక్ష్మి, మాలతి. "ఇలా అవుతుందనుకోలే దు. మా పిల్లల మీద ప్రమాణం చేసి చెప్తున్నాం".

తల్లీ కొడుకులు టాక్సీ ఎక్కి కూచున్నా క సారధి సురేష్ వేపు తిరిగి అన్నాడు "అందుకే ఇంగ్లీషులో సామెత ఉంది. "మారేజస్ ఆర్ మేడిన్ హెవెన్".

టాక్సీ కదిలిపోయింది.

లోపలికొచ్చిన అందరూ ప్రీతి మీద విరుచుకుపడ్డారు.

"అసలు నీ కింత అహంకారమేమిటే? నీకీ జన్మలో పెళ్ళికాదు. ప్రతివాడికీ ఏదో ఒక వంక పెట్టున్నావని ఎవర్నీ పెళ్ళి చూపులకీ పిలవలేదు ఇంత వరకూ. మొదట వచ్చిన తనికి మంచి సన్మానమే చేసావు" అన్నాడు సత్యం.

"మీ ఆడబడుచుకి పెళ్ళి చెయ్యరా? అని అందరూ అడుగుతూంటే సిగ్గుతో చితికిపోతున్నాం ఇప్పటికీ. ఇంక ఈ విషయంగానీ నలుగురికీ తెలిసిందంటే ఫలానా వాళ్ళ కుటుంబం ఇలాగట కదా! అని అందరూ ఈసడిస్తారు" అంది లక్ష్మి.

"రేపు మళ్ళీ స్టేట్స్ వెళ్తే అక్కడ అందరూ వింతగా చూస్తారు మనని" సురేష్ విసుగ్గా అన్నాడు.

"ఇంత ఖర్చుపెట్టుకుని ఇండియా రావ డం దండగయింది. ఏకంగా పెళ్ళి కూడా అయిపోతుందనుకున్నాం మేము. అందర్నీ పిచ్చి మొహాల్నీ చేసావు కదా ప్రీతీ!" అంది మాలతి.

ప్రీతి మాత్రం కించిత్ లక్ష్యపెట్టలేదు వాళ్ళందరి మాటలని.

మెడలో ఉన్న పొడుగాటి పూసలదండని తన వేలికి చుట్టుకుంటూ "ఇప్పుడేం మునిగిపోయిందని మీరందరూ ఇంత రాద్ధాం తం చేస్తున్నారో నాకర్థం కావడంలేదు. ఇంతోటి పెళ్ళి కొడుకూ తప్పిపోయాడని బాధ పడుతున్నారా? మీకు నేను అంత భారంగా అనిపిస్తే అమెరికాలో నేను వేరే ఉండి నా బతుకు నేను బతుకుతాను".

"నిన్నింక ఆ భగవంతుడే కాపాడాలి" అన్నాడు పరమ ఆస్తికుడైన సత్యం హాల్లో గోడకి తగిలించి ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వా మి పటంవైపు చూపిస్తూ.

** ** **

సంవత్సరం ఇట్టే తిరిగిపోయింది. అన్నట్టుగానే ప్రీతి వేరే అపార్ట్‌మెంట్ అద్దెకి తీసుకుని ఉంటోంది అమెరికాలో.

ఆ రోజు సన్‌డే. వర్క్‌కి వెళ్ళఖర్లేదు. గంటసేపు హాయిగా టబ్‌బాత్ చేసి టవల్ తో తుడుచుకుని హౌస్‌కోటు

వేసుకుని బయటికొచ్చింది ప్రీతి. డ్రెస్సింగ్ టేబిల్ దగ్గర కూచుని పౌడర్ వేసుకొంటూంటే నగ్నంగా ఉన్న వక్షం మీద ఎడమవైపు ఒక తెల్లటి మచ్చ అద్దంలో స్పష్టంగా కనిపించింది.

పరీక్షగా మళ్ళీ చూసింది. అవును! నిజంగా రూపాయి కాసంత సైజులో ఉన్న ఈ తెల్లమచ్చను తను ఇన్నాళ్ళూ గమనించనేలేదు.

ఎంత అసహ్యంగా ఉంది ఈ మచ్చ!

తను కాస్త చామనఛాయ కాబట్టి తెల్లమచ్చ ఖచ్చితంగా తెలుస్తోంది. గబ గబ డ్రెస్ చేసుకుని కారులో బయలుదేరింది.

పదిహేను మైళ్ళ దూరంలో ఉన్న డెర్మటాలజిస్ట్ క్లినిక్‌కి చేరింది. డాక్టర్ ఫ్రాన్సిస్ అన్ని పరీక్షలూ చేసి చివరికి చేతులు కడుక్కుంటూ ''మిస్! మీకు 'లెప్రసీ' జబ్బు ఉంది'' అన్నాడు.

ఆ మాట వింటూనే స్థాణువులా ఉండిపోయింది ప్రీతి.

ప్రీతి ముఖంలో వచ్చిన మార్పుని గమనించిన డాక్టర్ ఫ్రాన్సిస్ అన్నాడు. "దీంట్లో అంత వర్రీ అవాల్సినదేమీ లేదు మిస్! ఒకప్పుడు లెప్రసీకి ట్రీట్‌మెంట్ లేదుగానీ ఇప్పుడది క్యూరబుల్. ఒక్క ఏడాదిలోపల మీకు నయం అయిపోతుంది. కాకపోతే మీరు ఇండియన్ కాబట్టి మీ ఇండియా వెళ్తే మీకు కాస్త ఛేంజ్ ఆఫ్ ప్లేస్‌లా ఉంటుంది'' అంటూ ప్రిస్క్రిప్షన్ రాసిచ్చాడు.


కారులో కూచున్న ప్రీతి మనసు మనసులో లేదు.

ఆమె మెదడు మొద్దుబారినట్టయింది.

తనకు కుష్టురోగమా! అసలామాటే భరించలేనట్టుగా ఉంది! ఇది తెలిస్తే తన అన్నలూ వదినలూ దగ్గరకు రానిస్తారా? అసలు సమాజంలో ఎంత చిన్నతనం! న్యూనత!

కారుని సురేష్ అపార్ట్‌మెంట్ వైపు పోనిచ్చింది.

## సిగ్గు!



"నన్ను చూసి ఎందుకు సిగ్గు పడుతున్నావ్?
సేల్స్‌బోయ్‌ని అడిగింది రాధాబాయ్.
"చెప్తే మీరు బాధ పడతారు మేడమ్!''
"ఎందుకు బాధ?'' అంది అర్థంకాక.
"చీర కొనాలనే తొందరలో మీరు పెట్టీకోట్ తోనే వచ్చేశారు మేడమ్'' అన్నాడు సంశయిస్తూ.

- శ్రీధర్.ఎం. (ముదినేపల్లి)

ఆ రోజు ఆదివారం కావటంవల్ల సురేష్ మాలతి వి.సి.ఆర్.లో 'వేర్ ఈగిల్స్ డేర్' కాసెట్ పెట్టుకుని చూస్తున్నారు.

"అన్నయ్యా... వదినా" అంటూ భోరున ఏడుస్తూ లోపలి కొచ్చింది ప్రీతి. ఆమె ఈ మధ్య ఆ యింటికొచ్చి ఆరు నెలలయింది. అప్పుడప్పుడు ఫోన్‌లో మాట్లాడుతోంది. అలాంటిది రావడమే ఏడుపుతో వచ్చిన ప్రీతికి ఏమయ్యిందీ అర్థం కాలేదు ఆ యిద్దరికీ.

టి.వి. టక్ మని ఆపేసి వచ్చి ప్రీతి దగ్గరగా కూచుంటూ అడిగాడు. "ఏమిటమ్మా. ఏమయింది?" అంటూ. పక్కనే మంచుపి ఆదుర్దాగా చూస్తోంది మాలతి.

ప్రీతి తలఎత్తి దీనంగా అన్నయ్య ముఖంలోకి చూసింది. "నాకు... నాకు... కుష్ఠురోగంట అన్నయ్యా. నన్ను ముట్టుకోకండి. నా దగ్గిర కొస్తే ఆ అంటురోగం మీకూ వస్తుంది. భగవంతుడా! నాకు చచ్చిపోవాలని ఉంది! అసలు ఈ మాయరోగం వచ్చాక నేను బతికి లాభమేమిటి?" ఏడుపు ప్రీతి మాటలను మింగేసింది.

"ఏమిటి ప్రీతీ! అసలు నీకు కుష్ఠురోగం రావడమేమిటి? ఎవరు చెప్పారు అలా అని?" అంటూ లాలనగా అడిగింది మాలతి

"ఎవరు చెప్పడమేమిటి వదినా? నేనిప్పుడు తిన్నగా స్కిన్ స్పెషలిస్ట్ దగ్గర్నుంచే వస్తూంట. ఇదిగో మందులు రాసిచ్చి, స్థలం మార్పుకోసం ఇండియా వెళ్ళమని సలహా కూడా ఇచ్చాడు" అంటూ ప్రిస్క్రిప్షన్ ఇచ్చింది వదిన చేతికి.

మాలతి, సురేష్ ఆ కాగితాన్ని చేతిలోకి తీసుకుని చదివారు. "ట్యూబర్ క్యులాయిడ్ హాన్‌సెన్స్" అని రాసి ఉంది.

సురేష్ ఈ మధ్య ఒక సైన్స్ మేగజిన్ లో లెప్రసీ మీద ఒక వ్యాసం చదివాడు. దాంట్లో ఈ రకం కుష్ఠు అంటువ్యాధి కాదనీ, క్రమం తప్పకుండా వాడితే మల్టీడ్రగ్ థెరపీతో దివ్యంగా నయమయిపోయి మనుషులు మామూలు సాధారణ జీవితం గడపవచ్చని ఉంది.

చాలాసేపు ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చినట్టుగా అన్నాడు సురేష్.

"చూడు ప్రీతీ! నిన్ను ఇండియా పంపిస్తున్నాను. వైజాగ్‌లో ఊరికి దూరంగా ఒక లెప్రసీ హోం ఉందిట. అక్కడ ఒక ఏడాదిపాటు ఉండి వైద్యం చేయించుకుని నయం అయినాక మళ్ళీ ఇక్కడకు వద్దువుగాని. అక్కడ ఎలాగూ పెద్దన్నయ్య వాళ్ళు ఉండనే ఉన్నారు. మేం ఎప్పటికప్పుడు ఉత్తరాలు రాస్తూ ఉంటాం. సరేనా".

ప్రీతి మౌనంగా తల ఊపింది అంగీకారం సూచిస్తూ.

** ** **

భీమిలి రోడ్ మీద అయిదెకరాల స్థలంలో నిర్మించిన లెప్రసీ హోం అది. పేదలు, ధనికులు అనే తేడా లేదక్కడ. అందరూ సమానమే. రోగ తీవ్రతని బట్టి వాళ్ళకి ప్రాధాన్యత ఉంటుంది కానీ వాళ్ళ ఆర్థిక స్థితి గతులను బట్టి కాదు. చుట్టూ ఎత్తయిన ప్రహారీగోడ. లోపల పెద్ద పెద్ద ఫలవృక్షాలు పూలతోటలూ ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయి.

వైద్య సహాయం అందించడానికి నర్సులు ఉన్నారు కానీ సాధ్యమైనంత వరకూ ఎవరిపని వాళ్ళే చేసుకోవాలి.

పొద్దున్నే బావి దగ్గర చన్నీటి స్నానంచేసి వాళ్ళ బట్టలుతుక్కుని సూర్య నమస్కారాలు చేయాలి. ఆ తర్వాత ప్రేయర్ ఉంటుంది. దాంట్లో అందరూ పాల్గొనాలి.

అప్పుడు బ్రేక్ ఫాస్ట్ ఇవ్వబడుతుంది. అక్కడ ట్రీట్‌మెంటులో ఉన్నంతకాలం స్త్రీలకు నూలు తెల్లచీరలు, పురుషులకు నూలు పైజామా లాల్చీలు ఇవ్వబడతాయి. మాంసాహారం మాత్రం ఇవ్వరక్కడ. పురుషులకు ధూమపానం, మద్యపానం నిషిద్ధం.

మందులు ఉచితంగా ఇవ్వబడతాయి.

ఎం.డి. పాసయి కుష్ఠురోగ నివారణ గురించి ప్రత్యేక శిక్షణ పొందిన ఒక డాక్టరు అమెరికన్ కొలాబరేషన్‌తో ఈ లెప్రసీ హోం నిర్వహిస్తున్నాడుట. అతను వయసులో చాలా చిన్నవాడే. ముప్ఫయిలోపే ఉంటాయి. ఇంకా పెళ్ళి కూడా కాలేదుట.

అయినా మంచి ఆదర్శ భావంతో ఈ సంస్థను ప్రారంభించి ఎందరికో వైద్య సేవ చేస్తున్నాడు అని వింది ప్రీతి.

ప్రీతి ఆటో దిగింది. సూట్‌కేసు చేత్తో పట్టుకుని లోపలికి నడిచింది.

దాదాపు వెయ్యి మంది రోగులక్కడ వైద్యం నిమిత్తం ఉన్నారు. ఒక నడివయస్సాయన వచ్చి 'ఎవరు కావాలండీ' అంటూ మర్యాదగా అడిగాడు.

ప్రీతికి తానొక కుష్ఠురోగిననీ, అక్కడ వైద్యం నిమిత్తమై వచ్చాననీ చెప్పడానికి ఎందుకో సిగ్గు అనిపించింది. అందుకే 'డాక్టరుగారిని కలవాలి' అంది.

"రండి చూపిస్తాను" అంటూ ఆయన దారితీశాడు. ప్రీతి అనుసరించింది. డాక్టరు అనబడే ఆయన చాలా సింపుల్‌గా ఉన్నాడు. ముఖం మాత్రం పోల్చుకోలేక పోయింది ప్రీతి. ఎందుకంటే ఆయన ముఖానికి డాక్టర్లు వాడే 'మాస్క్' ఉంది.

## విషంతో వైద్యం



పక్షవాతం, రక్తం గడ్డకట్టడం, బ్రెయిన్ సెల్స్ డేమేజ్ కావడం, ఎపిలెప్సీ మొదలయిన వ్యాధులకు సాలీడు విషం ద్వారా మందు తయారుచేసి పోస్తే వ్యాధులు క్యూర్ అవుతాయని అమెరికన్ న్యూరో సైంటిస్ట్‌లు కనుగొన్నారు.
సాలీళ్ళను వేల సంఖ్యలో పెంచి... అతికష్టమైన పద్ధతిలో వాటి విషాన్ని సేకరించి ఈ అద్భుత ప్రయోగాలు చేస్తున్నట్లు చెప్పారీ శాస్త్రవేత్తలు. ?

—ఎస్. రజనీకుమారి

ఒక్క కళ్ళు తప్ప ముక్కూ, మూతి కనబడటం లేదు.

"నమస్కారం డాక్టరుగారూ" అంది ప్రీతి.

"కూచోండి" అంటూ కుర్చీ చూపించాడు డాక్టరు.

"ఏం పని మీద వచ్చారు?"

"భలేగా ఉంది మీ ప్రశ్న. ఇది లెప్రసీ హోం కదా. దీనికి వచ్చే వాళ్ళు జబ్బునయం చేసుకోడానికే కదా వస్తారు?" ఎదురు ప్రశ్న వేసింది ప్రీతి.

"మీరు పొరబడుతున్నారు. ఇక్కడికొచ్చే వాళ్ళందరూ జబ్బు గురించే రారు. కొందరు విరాళం ఇవ్వడానిక్కూడా వస్తుంటారు. మిమ్మల్ని చూస్తే ధనవంతుల అమ్మాయిలాగున్నారు. అందుకని..."

"నాకంతటి అదృష్టం లేదు. నాకు ట్యూబర్‌క్యులాయిడ్ లెప్రసీ అని అమెరికన్ డాక్టరు ఒకాయన చెప్పారు. నేను మీ వైద్యం కోసమే ఇక్కడికొచ్చాను". ఆపైన గొంతు గద్గదం అయిపోయి కళ్ళమ్మట నీళ్ళు వచ్చాయి ప్రీతికి.

"మిమ్మల్ని పరీక్ష చేయాలి". అంటూ లేచాడు కుర్చీలోంచి డాక్టరు.

** ** **

ప్రీతి అక్కడి కొచ్చి సంవత్సరం కావస్తూంది.

మొదట మొదట్లో ఉదయమే బావి దగ్గర స్నానం చేయడం, తన బట్టలుతుక్కోడం, సూర్య నమస్కారాలు చేయడం ఇవన్నీ కష్టంగా అనిపించాయి. కాని రాను రాను అలవాటైపోయి అది ఒక దినచర్యగా మారిపోయింది.

తన ఛాతి మీద మచ్చ 'మాయం' అయిపోయి ఆరు నెలలైంది.

కాని డాక్టరుగారు మాత్రం ఇంకా వైద్యం పూర్తి కావడానికి కొంత గడువుందని చెప్పారు. ఈ సంవత్సర కాలంలో ఊళ్ళో ఉన్న సత్యం అన్నయ్యగానీ వదినగానీ తనను చూడడానికైనా రాలేదు. అమెరికాలో ఉన్న సురేష్ అన్నయ్య, వదిన కనీసం ఉత్తరం రాయలేదు. వీళ్ళందరూ తనకి ఆప్తులని ఇన్నాళ్ళూ నమ్మింది. కానీ తనకి ఈ రోగం రాగానే దాదాపు అందరూ వదిలేసారు.

అసలు వాళ్ళు ఎందుకు తనని పట్టించుకోవాలి. తనకంటే పెద్దవాళ్ళనే ఇంగిత జ్ఞానం లేకుండా ఎంత ధిక్కరించింది వాళ్ళని?

పెళ్ళి చేద్దామని పెళ్ళి సమ్మంధాలు ఎన్ని వెతికారు? తనేం చేసింది? అసలు తనకి తన అందం గురించి ఎంత అహంకారం ఉండేది. ఎంతమంది పెళ్ళికొడుకులని తన అందానికి సరితూగరని తిరగ్గొట్టింది?

అందుకే... అందుకే... భగవంతుడు తనకి ఈ రకంగా శిక్ష విధించాడు. బాహ్య సౌందర్యం నిత్యం అని విర్రవీగింది. కానీ మనిషికి కావలసింది కేవలం బాహ్య సౌందర్యం కాదనీ అంతఃసౌందర్యం అనీ తెలుసుకోలేని మూర్ఖురాలయింది.

అసలు మానవత్వపు విలువ తెలుసుకోలేకపోయింది....

"ఏమిటో పరధ్యానంలో పడ్డారు?" అన్న డాక్టరు పలకరింపుతో ఆలోచనల్లోంచి బయటపడింది ప్రీతి.

ఈ సంవత్సర కాలంలో డాక్టరుతో బాగానే పరిచయమైంది. కానీ ఆయన ఎప్పుడూ మాస్క్ తీయగా చూడలేదు ప్రీతి. వీళ్ళు కుష్ఠురోగులు తన దగ్గర వైద్యం చేయించుకోడానికి కొచ్చారులే అన్నట్టు కాకుండా ఎంతో ఆత్మీయంగా మాట్లాడే అతన్ని చూస్తే ఒక విధమైన ఆరాధన మొదలైంది.

''ఏంలేదు. ఏవో గత స్మృతులు గుర్తకొచ్చి...'' అంటూ నసిగింది ప్రీతి.

''గత స్మృతులా? ఏమిటండోయ్ అవి? నేను కూడా తెలుసుకోవచ్చా?'' నవ్వుతూ అడిగాడు.


''తప్పకుండా డాక్టరుగారూ. మీకంటే ఆప్తులు ఎవరున్నారు నాకీ ప్రపంచంలో? రక్తం పంచుకుపుట్టిన అన్నయ్యలు కనీసం నేనున్నానో లేదో అని కూడా చూడ్డానికైనా రాలేదు. అలాంటిది ఏమీకాని మీరు నా గురించి ఇంతగా శ్రద్ధ తీసుకుని వైద్యం చేయడమే కాకుండా నా బాగోగుల గురించి కనుక్కుంటున్నారు''.

''ఏమిటో మరీ పొడిగేస్తున్నారు''.

''నేను తమాషాకి అనడం లేదు డాక్టరు గారూ. ఎన్నాళ్ళనించో ఈ మాటలు చెప్పాలని అనుకుంటున్నాను. గతంలో నేను చాలా అందగత్తెననే అహంకారం ఉండేది. ఆ అహంకారంతోనే దేవుడిలాంటి ఒక డాక్టరు నన్ను పెళ్ళి చేసుకోడానికి వస్తే ఆయన్ని ఘోరంగా అవమానించాను. ఆ కారణంగానే నాకీ రోగం ప్రాప్తించి నాకు గర్వభంగం చేసిందని నమ్ముతున్నాను. నాకు ఇప్పుడు పూర్తిగా జ్ఞానోదయమయింది . ఆ డాక్టరుగారు కనిపిస్తే పాదాలమీద పడి క్షమార్పణ కోరాలని ఉంది. నాలోని ఆ పాత ప్రీతి చచ్చిపోయింది. ఇప్పుడు ఉన్నది సరికొత్త ప్రీతి'' అంది.

''ఆ డాక్టరు పేరేమిటండీ. అసలెలా ఉంటాడో గుర్తు పడతారా?''

''ఆ మహా మనిషి పేరు సారథి. ఇప్పుడెక్కడున్నారో ఏమో.



ఏ అదృష్టవంతురాలు ఆయనకి ఇల్లాలయిందో?''

''ఓ! సారథి! నాకు బాగా తెల్సు! క్రాప్త పళ్ళు ఎత్తుగా ఉంటాయి. అతనేనా?''

''ప్లీజ్! అలా అనద్దు డాక్టరుగారూ. ఇంతకీ ఆయన మీకు తెలిస్తే నన్నొక్కసారి తీసికెళ్ళరూ. మీ మేలు జన్మలో మర్చిపోను''.

''ఓ దానికేం భాగ్యం. తీరా ఆయన కనిపించాక మళ్ళీ మీలోని పాత అహంకారం తల ఎత్తదా?''

''నో నెవర్. కేవలం ఆయన పాదాల మీద పడితేచాలు నా పాపం పరిహారం అయినట్టు భావిస్తాను'' అంది ప్రీతి.

ప్రీతి మాటల్లో నిజాయితీని కనిపెట్టాడు డాక్టర్.

''ఇలా చూడండి'' అంటూ ముఖానికున్న 'మాస్క్' తొలగించాడు డాక్టరు.

తన కళ్ళను తానే నమ్మలేక పోయినట్టు విభ్రాంతితో చూడసాగింది ప్రీతి! ఎదురుగా ఉన్నది డాక్టరు సారథి! అవును! ముమ్మూర్తులా అతనే!

ఒకనాడు తనని చూడడానికని పెళ్ళి చూపులకొచ్చి, తనచేత ఘోరంగా అవమానింపబడ్డ సారథి!

తనను ఇన్నాళ్ళూ ఇంత ఆదరణగా, ఆప్యాయంగా చూసి తన మహమ్మారిలాంటి జబ్బుకి వైద్యం చేసినది ఈ సారథి! అతనూ ఇతనూ ఒకరేనా!

నిజంగా ఈ మాస్క్‌వల్ల తను ఆయనను గుర్తు పట్టలేదు. దైవంలాంటి ఈ వ్యక్తినేనా తను ఆనాడు అంత తీసిపారేసింది!

''నన్ను... నన్ను క్షమించండి డాక్టర్‌గారూ'' అంటూ సాష్టాత్తూ సారథి పాదాలమీద పడిపోయింది. పశ్చాత్తాపంతో కాళ్ళు కడిగేస్తోంది ప్రీతి'' నాకు నిజంగా పునర్జన్మనిచ్చారు డాక్టరుగారూ''.

''అది సరేగాని. నీకు ఈరోజుతో వైద్యం ముగుస్తుంది. ఇంక మీ ఇంటికి వెళ్ళచ్చు'' అన్నాడు సారథి.

''నిజంగానా!'' ప్రీతి నమ్మలేనట్టు చూస్తూ అంది''. అయితే నాకు ఆ జబ్బు ఇక లేనట్టేనా?''

''లేదు. ఇంక భవిష్యత్‌లో రాదు కూడా. ఇప్పటికైనా నన్ను భర్తగా స్వీకరించగలవా?

''నాకంత అదృష్టమా!'' ప్రీతి సిగ్గుపడింది.'' అది నా పూర్వజన్మ సుకృతం భావిస్తాను. అంతేకాదు. నేను ఇంకొక్కటి నిర్ణయించుకున్నాను. ఇంక నేను అన్నా వెళ్ళదల్చుకోలేదు. ఇక్కడే ఉండి రోగులకు మీరు చేసే వైద్యంలో నా చేతన సాయం చేస్తాను''.

సారథి సంభ్రమంతో చూశాడు ప్రీతి వైపు. ''ప్రీతి నీలో నిజంగా ఇంత మార్పు వచ్చినందుకు అభినందిస్తున్నాను'' అన్నాడు ఆమె చేతులు పట్టుకుంటూ.

''దానికి కారణం మీ సాంగత్యం. నా గొప్పతనం కాదు'' అంది ప్రీతి.

''అయితే నీకో శుభవార్త మీ అన్నయ్యలిద్దరూ నిన్ను తీసికెళ్ళడా కొస్తున్నారు'' సారథి చెప్పాడు.

ప్రీతి ముఖం అప్రియమైనదేదో

విన్నట్టుగా అయిపోయింది. ''అన్నయ్యలా? ఇన్నాళ్ళూ నా గురించి పట్టించుకోని వాళ్ళు ఇవాళ ఎందుకొస్తున్నట్టు?''

''చాలా పొరబడుతున్నావు ప్రీతి! వాళ్ళు ఎప్పటికప్పుడు నీ గురించి కనుక్కుంటూ నాకు రాసిన ఉత్తరాలు ఇవిగో'' అంటూ ఒక ఉత్తరాల కట్ట ప్రీతి కందించాడు.

ప్రీతి వాటన్నిటినీ చూసింది. అన్నయ్యలు తనని గుర్తు పెట్టుకున్నందుకు చాలా ఆనందం అనిపించింది.

''అదుగో. మాటలోనే వచ్చారు మీవాళ్ళు'' అన్న సారథి మాటతో అటు చూసింది ప్రీతి.

గేటు దగ్గర అన్నయ్యలు, వదినలు నుంచుని ఉన్నారు నవ్వుతూ. ప్రీతి కట్టలు తెంచుకున్న ఆనందంతో పరిగెత్తి వెళ్ళి వాళ్ళ ఒళ్ళో వాలిపోయింది. ''నన్ను మీరు ఇంక వదిలిపెట్టేశారనుకున్నాను వదినా'' అంది.

''పిచ్చిపిల్లా. నీలో ఈ మంచి మార్పుకోసమే మేం అలా ప్రవర్తించాం. అంతేగాని ఎందుకు వదిలేస్తాం'' అన్నారు లక్ష్మి, మాలతి.


''అంతే కాదండీ. ప్రీతీ, నేనూ భార్యాభర్తలమవడానికి నిర్ణయించుకున్నాం ఇప్పుడే'' అన్నాడు సారథి దగ్గరకు వస్తూ.

''నిజంగా!'' అందరూ ఆనందంగా అడిగారు. ''అమ్మదొంగా! ఏమో అనుకున్నాం. గడుసుదానివే.''

సారథి కొంటెగా ప్రీతి వైపు చూసాడు.

ప్రీతి సిగ్గుతో తల వంచుకుంది.

## కోమా!



మిత్రుడు స్పృహ తప్పి పడిపోయి కోమాలోకి వెళ్ళిపోయాడని తెలిసి చూసిరావడానికి వెళ్ళాడు ఆంజనేయులు.

''ఎలా జరిగింది బాబు ఈ గోరం''

''మా మమ్మీవలన!''

''అలాగా! ఏం చేసింది బాబు?''

''ముప్పై రోజుల్లో రష్యా భాష చదివి కోపంగా చెడామడా, ఎడాపెడా మా డాడీని తిట్టారండీ... అంతే!'' అన్నాడువాడు.

– శ్రీధర్.ఎం. (ముదినేపల్లి)